

- కేజీనుంచి డిగ్రీ, పాలిటెక్నిక్, ఉద్యానకళాశాలలు
- వ్యాపార, వాణిజ్య రంగాల్లో నూతన ఒరవడి
- కలెక్టరేట్ ఏర్పాటుతో మరింత గుర్తింపు

అభివృద్ధిలో దూసుకుపోతున్న పార్వతీపురం

పార్వతీపురం: పార్వతీపురం పట్టణాన్ని అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడంతో పార్వతీపురానికి రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపువచ్చింది. గతంలో మున్సిపాల్టీ కేంద్రంగా, ఉమ్మడి విజయనగరం జిల్లాలో పార్వతీపురం డివిజన్ కేంద్రంగా ఉండేది. ప్రస్తుతం జిల్లా కేంద్రంగా ఉండడంతో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతోంది.

కేజీ నుంచి..

పార్వతీపురం పట్టణంలో ఎల్‌కేజీ నుంచి డిగ్రీ, పాలిటెక్నిక్, ఉద్యానవన కళాశాల ఉండడంతో చదువుకునే విద్యార్థులకు దేవాలయంలా ఉంది. చిన్న పిల్లల నుంచి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలతో పాటు పలు ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన కళాశాల ఉల్లిభద్ర సమీపంలో పార్వతీపురం పట్టణానికి కూతవేటు దూరంలో ఉంది. అలాగే పట్టణ సమీపంలోని ఎమ్మార్‌నగరంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉంది.

వైద్య రంగంలో ముందుకు..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రోగులకు అవసరమైన పలు సేవలను అందిస్తున్నారు. క్లిష్టతరమైన శస్త్రచికిత్సలను కూడా జిల్లా ఆస్పత్రిలోనే నిర్వహిస్తున్నారు. డయాలసిస్, ఆక్సిజన్ ప్లాంట్, చిన్నపిల్లలకు అవసరమైన అధునాతన పరికరాలు కూడా ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయి.

నోరూరించేలా వంటకాలు లభ్యం

పట్టణం రోజురోజుకు విస్తరించడంతో భోజన ప్రియులకు నోరూరించేలా వివిధ రుచులతో కూడిన వంటకాలు లభిస్తున్నాయి. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా అన్ని సౌకర్యాలతో హోటల్స్ ఉండడంతో పాటు మండీ హోటల్స్ సైతం వెలిశాయి. ఇడ్లీ నుంచి బిర్యానీ వరకు అన్ని రకాల పులుసులు, రాగిసంకటి, తదితర ఎన్నో రకాల పదార్థాలు హోటల్స్‌లో లభిస్తున్నాయి.

ఆటోమొబైల్ రంగంలోనూ జోరు

పట్టణంలో గతంలో ద్విచక్రవాహనాల వరకే ఉన్న షోరూంలు నేడు కార్ల షోరూంలు కూడా అందుబాటులోకి వచ్చాయి. తక్కువ వడ్డీ రేట్లతో కొనుగోలు దారులను ఆకట్టుకునేలా రుణ సదుపాయాలు కూడా అందజేస్తున్నారు.

నూతనంగా కలెక్టరేట్..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా పార్వతీపురం పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించింది. దీంతో గతంలో ఐటీడీఏ కార్యాలయానికి నిర్మించిన భవనంలో, అత్యాధునిక సౌకర్యాలతో ఉన్న కలెక్టర్ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు.


సందడిగా ఉన్న బట్టల దుకాణం

విస్తరిస్తున్న రియల్‌ఎస్టేట్..

జిల్లా కేంద్రం కావడంతో రియల్ ఎస్టేట్ రంగం కూడా మరింత విస్తరిస్తోంది. జిల్లా కేంద్రంలో ఉండేందుకు అన్ని వర్గాల వారు ఆసక్తి చూపడంతో రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోతోంది. ఇప్పటికే పార్వతీపురం చుట్టుపక్కల రియల్‌ఎస్టేట్ వ్యాపారం చురుగ్గా జరుగుతోంది.



పార్వతీపురంలో అందుబాటులో ఐవీఎఫ్ సేవలు


డా. ధీరజ్ యాళ్ల డా.దీపక్ వంశీ యాళ్ల

కుటుంబ్ ఐవీఎఫ్ కేంద్రం సేవలు పార్వతీపురంలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కంటివైద్య నిపుణుడు డాక్టర్. యాళ్ల వివేక్ తెలిపారు. విశాఖపట్నంలోని కేజీహెచ్ డౌన్‌లో గత రెండేళ్ల క్రితం కుటుంబ్ సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. రోజురోజుకు సంతాన సాఫల్యతలో ఇబ్బందులు ఎదుర్కొనడంతో ఈ ప్రాంతీయులకు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో తను పుట్టి పెరిగిన పార్వతీపురంలోని ప్రధాన రహదారిలో కుటుంబ్ సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రముఖ వైద్యుడు డా.యాళ్ల వివేక్ కుమారుడు యాళ్ల ధీరజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సంతాన సాఫల్యతకు సంబంధించి తనిఖీలను, చికిత్సలను నిర్వహిస్తున్నారు. ఆయన చెన్నైలోని ప్రముఖ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఐవీఎఫ్ డిగ్రీని అందిపుచ్చుకున్నారు. జీనీఫెమినా, జీనీ యాండ్రో అనే ఆధునాతన సాంకేతిక ప్రక్రియల ద్వారా పురుషులతో పాటు మహిళల్లోను వంధ్యత్వ నివారణకు చికిత్సలను అందిస్తున్నట్లు డాక్టర్ ధీరజ్ తెలిపారు. పార్వతీపురం వాసులకు ప్రతి శని, ఆదివారాలు చికిత్స కేంద్రంలో అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు. అలాగే ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ దీపక్ వంశీ ప్రతినెల 1,3వ ఆదివారాలు కుటుంబ్ సంతాన సాఫల్య కేంద్రానికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటున్నారు.

పచ్చకామెర్లపై అవగాహన అవసరం


డా.మూడడ్ల రోహిత్

ప్రతి ఒక్కరూ పచ్చకామెర్లు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రోలజిస్ట్ డా.మూడడ్ల రోహిత్ పేర్కొన్నారు. మన రక్తంలో బిలిరుబిన్ స్థాయి రెండు పాయింట్‌లకంటే ఎక్కువగా ఉన్నట్‌లైతే వైద్య పరిభాషలో పచ్చకామెర్లుగా పేర్కొంటారన్నారు. కామెర్లు వచ్చే ప్రతి వంద మందిలో పదిమందికి క్లోమగ్రంథి క్యాన్సర్ సోకే అవకాశం ఉంటుంది. కామెర్లుపై గ్రామీణ ప్రాంత ప్రజకు అవగాహన లేకపోవడంతో పసరుమందులపై ఆధారపడడంవల్ల క్యాన్సర్, కిడ్నీ సమస్యలు ఉత్పన్నమై ఒక్కోసారి రోగి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నాడు. ప్రాథమిక దశలోనే క్లోమగ్రంథి క్యాన్సర్ (ప్యాంక్రియాటిక్)ను గుర్తిస్తే శస్త్రచికిత్సతో వ్యాధిని నివారించడానికి అవకాశం ఉంటుంది. కామెర్లను మందులతో నివారించడమే కాకుండా హెపటైటిస్ బి వ్యాక్సిన్‌తో ప్రాణాంతక వ్యాధిని కూడా నివారించవచ్చునని పేర్కొన్నారు. ఆయన విశాఖపట్నంలో గీతం మెడికల్ యూనివర్సిటీ ఆస్పత్రిలో చికిత్సలను అందిస్తుంటారు. స్వగ్రామంలో ప్రజలకు అందుబాటులో సేవలను అందించాలనే లక్ష్యంతో తన తాతగారు కీ.శే. మూడడ్ల ఎరుకునాయుడు ఆశయసాధనకు ప్రతి ఆదివారం పట్టణంలోని గూడ్స్‌షెడ్ రోడ్‌లోని ఎంవైఎన్ పాలిక్లినిక్‌లో తనిఖీలను, చికిత్సలను నిర్వహించి ఈప్రాంతీయుల మన్ననలను పొందుతున్నారు.

శరీరానికి ఏది కావాలో అదే తినాలి


డా.రామ్మోహనరావు, డాక్టర్ ప్రతిమాదేవి

మానవ శరీరానికి ఏది కావాలో అది తింటే ప్రతి ఒక్కరూ నిండు నూరేళ్లు జీవిస్తారని ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణుడు డా.ద్వారపురెడ్డి రామ్మోహనరావు అన్నారు. ఈయన ఈ ప్రాంతీయులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్యం అందించాలనే లక్ష్యంతో గత 38 ఏళ్ల క్రితం కర్షక మహర్షి ఆస్పత్రిని నెలకొల్పి లక్షలాది మందికి ప్రాణభిక్ష ప్రసాదించారు. ప్రస్తుతం మారుతున్న ఆహార అలవాట్ల కారణంగా ప్రజలు నిత్యం రోగాలబారిన పడుతున్నారు. రోడ్డుపక్కన దొరికే తిండ్లు తినేందుకు ప్రజలు అలవాటు పడటంతో జీర్ణవ్యవస్థ దెబ్బతినడంతో నిత్యం అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే దృఢసంకల్పంతో ఆస్పత్రిలో 'అమృత ఆహారం' అందించడంతోపాటు అమృత ఆహారం తీసుకుంటే రోగనిరోధక శక్తిని పెంచి రోగంలు రాకుండా చేస్తుందని, జ్వరం, గుండెపోటు తదితర రోగాల నుంచి ఉపశమనం కలుగుతుందని నిత్యం ప్రజలకు వివరిస్తున్నారు. ఈ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ వైద్యసేవలను అందించి ప్రజలకు మరింత చేరువగా ఉంటున్నారు. ఈ ఆస్పత్రిలో డా.డి.ప్రతిమాదేవి, డి.శంకుతల, డా.గొర్లి వంశీకృష్ణ, డా.హష్మితా రావు, డా.ఎలిజివేత సాయి రమ్యిలు నిత్యం రోగులకు సేవలను అందిస్తున్నారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను నిత్యం ద్వారపురెడ్డి పృథ్వీమోహన్ పర్యవేక్షిస్తుంటారు.

నమ్మకానికి మారుపేరు యిండుపూరు జ్యూయలర్స్


యిండుపూరు గున్నేశ్వరరావు యిండుపూరు వెంకటేష్

గత నాలుగు తరాలుగా పార్వతీపురం పట్టణంలో బంగారం, వెండి వ్యాపారం చేస్తూ యిండుపూరు జ్యూయలర్స్ ఈ ప్రాంతంలో ప్రజల మన్ననలను పొందుతున్నారు. నాలుగోతరంలో యిండుపూరు గుంపస్వామి, వెంకట్రావు, గున్నేశ్వరరావు, వెంకటేష్‌లు బంగారం వ్యాపారం చేస్తూ ఈ ప్రాంతీయుల ఆదరాభిమానాలను చొరగొంటున్నారు. యిండుపూరు గున్నేష్ కుమారుడు వెంకటేష్ లండన్‌లో ఎంబీఏ చదివి సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడినప్పటికీ తాతముత్తాతల నాటి బంగారం, నగలు, వెండి వ్యాపారం కొనసాగించాలనే ఉద్దేశంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సైతం విడిచిపెట్టి పార్వతీపురంలో యిండుపూరు జ్యూయలర్స్ పేరుతో బంగారం వ్యాపారం ప్రారంభించారు. కార్పొరేట్ వ్యాపారులు పట్టణానికి వచ్చినప్పటికీ ప్రజలు తమ మీద ఉన్న నమ్మకంతో తమ వ్యాపారం నిరాటంకంగా కొనసాగుతోందన్నారు. యిండుపూరు గున్నేశ్వరరావు రాజకీయంలో క్రియాశీలకంగా వ్యవహరించి వ్యాపారులకు, ప్రజలకు అండదండగా ఉంటున్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలను ఖాతాదారులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

'విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ రంగం..


రియల్ ఎస్టేట్ బ్రోచర్

పార్వతీపురం పట్టణంలో రియల్ ఎస్టేట్ రంగం రోజురోజుకు విస్తరిస్తోంది. పార్వతీపురం పట్టణం జిల్లా కేంద్రం కావడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం మరింత పుంజుకుంది. పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ గోల్డెన్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వెంచర్లను విక్రయించి అన్ని వర్గాల వారికి అందుబాటులో గృహ యోగం కల్పిస్తున్నారు. పార్వతీపురం-నర్సిపురం రహదారి పరిధిలో శ్రీచైతన్య స్కూల్ సమీపంలో శ్రీసాయి బాలాజీ రియల్ ఎస్టేట్ వెంచర్‌ను అన్ని సౌకర్యాలతో అన్ని వర్గాలవారికి సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ యిండుపూరు చినబాబు తెలిపారు. అన్ని వర్గాల వారికి ఇండ్లు సమకూర్చాలనే ఉద్దేశంతో తక్కువ పెట్టుబడితో ఇళ్లు పొందేలా రియల్ ఎస్టేట్‌ను ఏర్పాటు చేశారు.

ప్రజలకు అందుబాటులో పెథాలజీ సేవలు


డా.మరడాన చాందిని డా.బోను రవిచంద్ర

గతంలో మెట్రోనగరాలకే పరిమితమైన వైద్యసేవలు సమీపంలోని పట్టణాలలో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో వైద్యసేవలను అందించాలనే లక్ష్యంతో ధన్వంతరి ఆస్పత్రిని పార్వతీపురం పట్టణ నడిబొడ్డున నెలకొల్పారు. వ్యాధి నిర్ధారణకు సంబంధించిన పెథాలజీ పరీక్షలు ప్రస్తుతం పార్వతీపురం పట్టణంలో అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంతీయులకు దూరాభారంతో పాటు వ్యయప్రయాసాలు కూడా తగ్గాయి. ధన్వంతరి ఆసుపత్రిలో స్త్రీ వైద్య నిపుణురాలు డా.మరడాన చాందిని స్త్రీలకు సంబంధించి వ్యాధులకు తనిఖీలు నిర్వహిచండం, శస్త్ర చికిత్సలను నిర్వహించడంతో పాటు స్కానింగ్‌లు, లాప్రోస్కోపిక్, చికిత్సలు నిర్వహిస్తున్నారు. పేద,మధ్య తరగతివారికికూడా సేవలను అందించేందుకుగాను ప్రతి నెలా ఆస్పత్రిలో ఉచితవైద్య శిబిరాలను నిర్వహించి తనిఖీలను, అవసరమైన రక్త పరీక్షలను నిర్వహించి ఈప్రాంతీయుల అభినందనలు చూరగొంటున్నారు. అలాగే ఈ ఆస్పత్రిలో సుగర్ వ్యాధికి, ఊపిరితిత్తులకు సంబంధించి తనిఖీలను, చికిత్సలను వ్యాధి నిపుణుడు డా.బోను రవిచంద్ర సేవలను అందిస్తున్నారు.

బంగారు నాణ్యతకు మారుపేరు విజయలక్ష్మి, శ్రీ చందనా జ్యూయలర్స్


బంగారం (నెట్‌ఫొటో)


సందడిగావున్న బంగారు విక్రయ దుఖాణం

పార్వతీపురం పట్టణంలో బంగారు నాణ్యతకు మారుపేరుగా శ్రీ విజయలక్ష్మి జ్యూయలరీ మార్ట్, శ్రీ చందనా జ్యూయలర్స్, ఐవీఆర్ జ్యూయలర్స్, శ్రీ శంక చక్ర జ్యూయలర్స్ వ్యాపారులు నిలుస్తున్నారు. పూర్వం నుంచి పార్వతీపురం, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, సీతానగరం, కొమరాడ తదితర మండలాలనుంచి ప్రజలు పార్వతీపురం వచ్చి బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తున్నారు. నాణ్యతకు, నమ్మకంలో ఎలాంటి రాజీ లేకుండా వ్యాపారం చేయడంతో అందరి ఆధరాభిమానాలను పొందుతున్నట్లు ఆయా షాపుల యజమానులు పేర్కొంటున్నారు.

పేదలకు నాణ్యమైన విద్య


ఆర్‌కే జూనియర్ కళాశాల

ఉన్నత వర్గాలతో పాటు పేదలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో పార్వతీపురం పట్టణంలో ఆర్‌కే జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసినట్లు కరెస్పాండెంట్ పూడి రామకృష్ణ తెలిపారు. 2018లో పట్టణంలో కళాశాలను ఏర్పాటు చేసి ప్రతి ఏడాది జిల్లాస్థాయిలో మంచి ర్యాంకులను సాధించేలా విద్యార్థులకు నిరంతరం తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జేఈఈ మెయిన్స్, ఎంసెట్ పరీక్షలకు అధ్యాపకులతో ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ఆయా పరీక్షల్లో ఏటా వస్తున్న ఫలితాలే తమ కళాశాలకు ఒక కొలమానమన్నారు. గతేడాది ఇంటర్మీడియట్‌లో పార్వతీపురం పట్టణంలో ఎంపీసీలో 470 మార్కులకు గాను 465 మార్కులు తొర్రి కృష్ణ సృజన సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అలాగే 464 మార్కులను బి.దీపిక, 463 మార్కులను ఎస్.హరిత, 462 మార్కులను ఎస్.మౌనిక, 460 మార్కులు డి.సాహు, పి. శ్రవణ్‌కుమార్‌లు సాధించి పట్టణానికి, తమ కళాశాలకు ఎంతో పేరు తెచ్చారన్నారు.























